
బుచ్చెయ్యపేట మండలం వడ్డాదిలో ఓటు కోసం బారులు తీరిన ఓటర్లు


బుచ్చెయ్యపేట మండలం ఎల్బీపురంలో ఓటింగ్ శాతంపై నాయకులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


బుచ్చెయ్యపేటలో పోలింగ్ కేంద్రం వద్ద గొడవ పడుతున్న టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయికులు


బుచ్చెయ్యపేట మండలం లోపూడి పోలింగ్ కేంద్రం వద్ద వృద్ధులకు సహాయం చేస్తున్న యువకులు


రావికమతం: గొంపలో ఓటు హక్కు వినియోగించుకున్న 103 ఏళ్ల వృద్ధురాలు పైడితల్లమ్మ

ఓటెత్తి.. జైకొట్టి!


మాడుగుల రూరల్: కె.జె.పురం ఎంపీపీ పాఠశాల వద్ద ఓటు వేయడానికి బారులు తీరిన ఓటర్లు

ఓట్ల పండగను సామాజిక బాధ్యతగా భావించిన ఓటర్లు కదంతొక్కారు. ఉదయం 6 గంటలకే పోలింగ్ కేంద్రాలకు తరలారు. యువత ఉత్సాహంగా ఓటేయగా... వీరితో పోటీపడుతూ వృద్ధులు, దివ్యాంగులు సైతం తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. పలుచోట్ల చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. తుది సమాచారం అందేసరికి చోడవరంలో 76.70 మాడుగులలో 73.64 ఓటింగ్ నమోదు అయింది.

- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు
- తొలుత మందకొడిగా పోలింగ్.. ఆపై వేగవంతం
- పలుచోట్ల రాత్రి 9 గంటల వరకు పోలింగ్
- గంథవరంలో రాత్రి 11గంటల వరకూ..
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం


బుచ్చెయ్యపేట: విజయరామరాజుపేటలో ఒకరికొకరు సహాయంతో వస్తున్న వృద్ధులు


మాడుగుల: వీరనారాయణంలో ఓటేయడానికి బారులు తీరిన ఓటరులు


కె.కోటపాడు:గుల్లేపల్లిలో ఓటేసేందుకు బారులు తీరిన ఓటర్లు

పోలింగ్ తీరు

ఎన్నికల పోలింగ్ సరళి (రాత్రి 10 గంటల వరకూ)

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
చోడవరం	2,17,491	01,64,557	76.70
మాడుగుల	1,88,989	....	73.64

చోడవరం: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో రాత్రి 8 గంటల సమయానికి 75.66శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 6.30 గంటల నుంచీ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు చేరుకోవడంతో 9 గంటలకే 13 శాతం పోలింగ్ నమోదైంది. మొదట్లో కాస్త మందకొడిగా సాగినప్పటికీ క్రమేణా పుంజుకుంది. 2019 ఎన్నికల్లో 84.26 శాతం ఓట్లు పోలవ్వగా, ఈ సారి 75.66 శాతం మాత్రమే పోలయ్యింది. కొత్త ఓటర్లు 11 వేల మంది నమోదవ్వడంతో ఈసారి మొత్తం 2,17,491 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో లక్షా 64 వేల 557 తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషుల కంటే 8,235 మంది మహిళలు అదనంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 78,099 మంది ఓటువేయగా మహిళలు 86,454 మంది వినియోగించుకున్నారు. ఈసారి రావికమతం, రోలుగుంట మండలాల్లో మైదాన గిరిజన గ్రామాల్లో 15 గిరిజన గ్రామాల్లో అదనంగా మినీబస్సులు, బలోరా వ్యాన్లు పెట్టి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పోలింగ్ మందకొడిగా సాగడంతో చోడవరం మండలం గంథవరంలో రాత్రి 11 గంటల వరకూ పోలింగ్ కొనసాగింది. చోడవరం పట్టణంలో జి.స్ట్రీట్ స్కూల్, గరల్స్ హైస్కూల్ పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం పోలింగ్ ముగించే సమయంలో ఇరు పార్టీల మధ్య స్వల్ప వాగ్వాదం జరగడంతో పోలీసులు వచ్చి వారిని చెదరగొట్టారు.

ఓవేసిన చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

అంబేరుపురం పోలింగ్ కేంద్రంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, చోడవరం మెయిన్ స్కూల్‌లో టీడీపీ అభ్యర్థి కేఎస్ఎన్ఎస్ రాజు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తమ స్వగ్రామమైన రామజోగిపాలెంలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం చోడవరం స్ట్రాంగ్ రూమ్‌కు రాత్రి 7 గంటల నుంచి ఈవీఎంలను సిబ్బంది ప్రత్యేక బస్సుల్లో తరలించారు. ఎన్నికల తీరును రిటర్నింగ్ అధికారి చిన్నికృష్ణ ఎప్పటికప్పుడు పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల లోపలకెళ్లిన టీడీపీ నాయకులు

బుచ్చెయ్యపేట: మండలంలో చెదురుమదురు సంఘటనలు మినహా సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. అన్ని గ్రామాల్లో ఓటర్లు ఎండను సైతం లెక్క చేయకుండా క్యూ లైన్‌లో గంటల కొద్దీ వేచి ఉండి తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

- మండలంలో 63 పోలింగ్ కేంద్రాల్లో గతం కంటే పోలింగ్ శాతం పెరగ్గా, ఆర్. భీమవరం, చిన భీమవరం, శింగవరం, లోపూడి తదితర గ్రామాల్లో 82 నుంచి 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఎల్బీపురంలో ఓటింగ్ శాతంపై ఇక్కడ నాయకులను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆరా తీశారు.
- గున్నెంపూడి, పోలేపల్లి, చిన అప్పనపాలెం, బుచ్చెయ్యపేట తదితర గ్రామాల్లో ఈవీఎంలు నెమ్మదిగా పనిచేయడంతో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.
- కొండెంపూడి, బంగారుమెట్ట, పీడీ పాలెం తదితర గ్రామాల్లో టీడీపీకి చెందిన విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ తన అనుచరులతో పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లడంపై ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య తోపులాటకు దిగగా పోలీసులు వారించడంతో గొడవలు సద్దుమణిగాయి.

మత్స్యవానిపాలెంలో జనరేటర్ సౌకర్యంతో పోలింగ్....

రావికమతం: మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం 7 గంటలకే ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు. చాలా గ్రామాల్లో రాత్రి ఎనిమిది గంటల వరకూ పెద్ద క్యూలో ఓటర్లు నిల్చొని ఉన్నారు. గొంప 99వ బూత్‌లో ఈవీఎం మెషీన్ మొరాయించడంతో బెల్ ఇంజినీర్ వచ్చి వేరొక మెషీన్‌ను ఏర్పాటు చేశారు. మత్స్యవానిపాలెంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో జనరేటర్ సౌకర్యం కల్పించారు. నియోజకవర్గం పోలీసు ఎన్నికల ప్రత్యేకాధికారి మోహనరావు పలు గ్రామాల్లో పోలింగ్ పరిస్థితులను పరిశీలించారు. కొత్తకోట పీహెచ్‌సీ పరిధిలో సిబ్బంది వృద్ధులను, దివ్యాంగులను స్వయంగా వాహనాలపై తీసుకొచ్చి ఓట్లు వేయించారు.

రాత్రి 9 గంటల వరకు 23 కేంద్రాల్లో

మాడుగుల: మండలంలో సత్యవరం 41 పోలింగ్ బూత్‌లో ఈవీఎం రెండు గంటలపాటు మొరాయించింది. వంటర్లపాలెం, పోతనపూడి గ్రామాల్లో ఉదయం ప్రారంభ సమయంలో గంట మొరాయించింది. నెమ్మదిగా పని చేశాయి. దివ్యాంగులను వీల్ చైర్స్‌పై తీసుకువచ్చి ఓటేయించారు. మండు టెండను లెక్క చేయకుండా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. చీడికాడ మండలం అర్జునగిరిలో రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. నియోజకవర్గంలో రాత్రి 9 గంటల వరకు 23 కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. ఎస్పీ కె. మురళీకృష్ణ పర్యవేక్షించారు. 2019లో మాడుగులలో 83.59 శాతంగా నమోదైంది

వీరవల్లి అగ్రహారంలో మందకొడిగా పోలింగ్

మాడుగుల రూరల్: మండలంలో 69 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. వీరవల్లి అగ్రహారంలో 65వ పోలింగ్ బూత్‌లో మందకొడిగా పోలింగ్ కొనసాగింది. దీంతో ఓటర్లు ఒకేసారి ఓటు వేయడానికి రావడంతో స్వల్పంగా తోపులాట జరిగింది. పోలీసు సిబ్బంది అదుపులోకి తీసుకోని రాలేకపోయారు. ఒమ్మలిలో దివ్యాంగురాలు షేక్ షీలార్‌ను మూడు చక్రాల బండి మీద పోలింగ్ కేంద్రానికి కుటుంబ సభ్యులు సహకారంతో తీసుకొచ్చారు. వీరవల్లి అగ్రహారం పోలింగ్ బూత్ వద్దకు వృద్ధులను ట్రైసైకిళ్ల మీద ఓటు వేయడానికి తీసుకొచ్చారు. పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికిగాను టీడీపీ వారు ప్రత్యేకంగా షామియానాలు ఏర్పాట్లు చేశారు. ఎం.కె.వల్లాపురం ఎంపీపీ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 19వ నంబరు బూత్‌లో ఓటింగ్ రాత్రి 7.30 నిమిషాల వరకు జరిగింది. వర్షం పడటం వల్ల పోలింగ్ ఆలస్యంగా పూర్తి అయింది. ఈ బూత్‌లో 853 మంది ఓటర్లకు గాను 800 ఓట్లు పోలయ్యాయి.

ఓవేసిన వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: మండలంలోని 57 పోలింగ్ బూత్‌ల్లో చిన్నపాటి తగాదాలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. తారువలో డిప్యూటీ సీఎం, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. రైవాడలోని 124వ పోలింగ్ కేంద్రం వద్ద ఈవీఎంలు ఏర్పాటు చేయడం ఆలస్యం కావడంతో పోలింగ్ గంట ఆలస్యంగా మొదలైంది. రైవాడ, కలిగొట్ల, తిమిరాం, తెనుగుపూడి, వెంకటరాజుపురం గ్రామాల్లో పోలింగ్ మందకొడిగా సాగడంతో ఓటర్లు గంటల కొద్దీ క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రైవాడ రెండు పోలింగ్ బూత్‌ల్లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 127వ పోలింగ్ బూత్‌లో మధ్యాహ్నం ఈవీఎం మొరాయించడంతో కొద్ది సేపు పోలింగ్ నిలిచిపోయింది. దేవరాపల్లి, ఎ. కొత్తపల్లి, తెనుగుపూడి, ఎం. అలమండ తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల మధ్య చిన్నపాటి తగాదాలు తలెత్తగా, పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగాయి.

కె.కోటపాడు: మండలంలో 62 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతం జరిగింది. గుల్లేపల్లిలో ఈవీఎం మొరాయించింది. అరగంట సేపు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. కె.కోటపాడు, గొండుపాలెం, చౌడువాడ, సింగన్నదొరపాలెం, ఆర్.వై.అగ్రహారం, వారాడ, ఎ.కోడూరు తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరారు. వృద్ధులను, దివ్యాంగులను వారి సహాయకులు వీల్‌చైర్స్‌పై తీసుకొచ్చి ఓటు వేయించారు. పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేశారు.

ఓటేసిన మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

సూర్రెడ్డిపాలెం పోలింగ్ కేంద్రంలో వైఎస్సార్ సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ సరళిని ఎన్నికల సిబ్బందిని అడిగి ఆమె తెలుసుకున్నారు. గొండుపాలెం, చౌడువాడ, ఆర్లి, గుల్లేపల్లి, కె.కోటపాడు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రక్రియను ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ పర్యవేక్షించారు.


రావికమతంలో బారులు తీరిన ఓటర్లు


మాడుగుల రూరల్: ఒమ్మలి పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేయడానికి క్యూలైన్‌లో ఓటర్లు


మాడుగుల రూరల్: వీరవల్లి అగ్రహారంలో వృద్ధురాలిని వీల్‌చైర్ మీద పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న ఏజెంట్లు


రావికమతం: వృద్ధుడిని తీసుకొచ్చిన ఓటు వేయిస్తున్న కొత్తకోట పీహెచ్‌సీ సిబ్బంది


చోడవరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద పోలింగ్ బూత్‌లో బారులుతీరిన ఓటర్లు


మాడుగుల: గాదిరాయిలో వృద్ధురాలిని వీల్ చైర్‌లో తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు


కె.కోటపాడు: గుల్లేపల్లిలో ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీపీ జగన్‌మోహన్


దేవరాపల్లి: తారువలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు


కె.కోటపాడు: గుల్లేపల్లిలో పోలింగ్ బూత్ వద్దకు వస్తున్న వృద్ధులు


దేవరాపల్లి: కాశీపురంలో వృద్ధురాలిని వీల్‌చైర్‌లో తీసుకెళ్తున్న ఓటర్లు


దేవరాపల్లి: రైవాడలో రాత్రి 8 గంటల ప్రాంతంలో క్యూలైన్లలో వేచియున్న ఓటర్లు


చీడికాడ మండలం అర్జునగిరిలో రాత్రి 8 గంటల సమయంలో కొనసాగుతున్న ఓటింగ్


దేవరాపల్లి: వెంకటరాజుపురంలో సాయంత్రం 6 గంటల ప్రాంతంలో క్యూలైన్లలో వేచియున్న ఓటర్లు


మాడుగులలో ఓటేయడానికి బారులు తీరిన ఓటర్లు


కె.కోటపాడు: గొండుపాలెంలో వీల్‌చైర్‌లో ఓటు కోసం తీసుకువస్తున్న సహాయికులు


మాడుగుల రూరల్: ఒమ్మలిలో దివ్యాంగురాలు షేక్ షీలార్‌ను వీల్‌చైర్‌లో తీసుకొస్తున్న దృశ్యం


చోడవరం: అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడిని ట్రై సైకిల్‌పై తీసుకొచ్చిన కుటుంబీకులు


దేవరాపల్లి: తెనుగుపూడిలో సాయంత్రం 5 గంటల ప్రాంతంలో క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లు


కె.కోటపాడు: సింగన్నదొరపాలెంలో మధ్యాహ్న సమయంలో బారులు తీరిన ఓటర్లు

ట్రెండ్ ఎలా ఉందో?

- పోలింగ్ సరళిపై అభ్యర్థుల ఆరా
- గెలుపోటముల అంచనాలపై చర్చ

యలమంచిలి రూరల్: సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నువ్వానేనా అనే విధంగా ప్రచారం చేశారు. ఇప్పటివరకు నామినేషన్ల ఘట్టం, సోషల్ ఇంజినీరింగ్, పోల్ మేనేజ్‌మెంట్ తదితర వ్యవహారాల్లో బిజీబిజీగా గడిపిన అభ్యర్థులు తాజాగా పోలింగ్ ముగిసిన నేపథ్యంలో అభ్యర్థులు,పార్టీల నేతలు అంచనాల్లో మునిగారు.పోలింగ్ సరళి ఎలా సాగింది, జనం మొగ్గు ఎటువైపు ఉంటుంది, ఏ ప్రాంతాల్లో తమకు అనుకూలంగా, ప్రతికూలంగా ఓట్లు పడి ఉంటాయనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఆయా బూత్‌ల వారీగా నమోదైన ఓట్ల వివరాలకు సంబంధించి, పోలింగ్ శాతం తదితర వివరాలతో కూడికలు, తీసివేతలపై అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. మరోవైపు రాష్ట్ర,జాతీయ స్థాయిలో ఫలితాలు ఎలా ఉంటాయనే అంశంపై కూడా చర్చ జోరుగా సాగుతోంది. సోమవారం సాయంత్రం నుంచే జిల్లాలో ఆయా నియోజకవర్గాల్లో ఓటింగ్ సరళిపై ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ తమ ముఖ్య అనుచరులు, మండలస్థాయి నేతలతో గ్రామాలు, మండలాలవారీగా ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు.ముఖ్యంగా పోలింగ్ ఏజెంట్లతో చర్చించి ఓటింగ్ సరళి ఎలా సాగిందో తెలుసుకున్నారు.అంతేకాక బూత్‌లవారీగా ఎక్కడ మెజార్టీ వస్తుంది,ఎక్కడ తగ్గుతుందని అంచనాలు వేస్తున్నారు.అభ్యర్థులంతా ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.వచ్చే నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ, ఫలితాలపై ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.ఇదిలా ఉండగా ఎన్నికల ఫలితాలపై పలువురు జోరుగా బెట్టింగ్ నిర్వహిస్తుండడం గమనార్హం.

వర్షంతో ఊరట

కె.కోటపాడు: మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకూ వేసవి తాపంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు కురిసిన వర్షంతో సేద తీరారు. ఇటీవల వేసిన చెరుకు నాట్లకు ఈ వర్షం ఉపయోగపడనుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీటితోపాటు కూరగాయల సాగుకు వర్షం మేలు చేస్తుందన్నారు.


కె.కోటపాడులో కురుస్తున్న వర్షం